ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 05-03-2026 సంపుటి : 1 సంచిక :257 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## 20 పాఠశాలలపై బాంబుల వర్షం.. 170 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల మృతి

ఇరాన్‌లోని 20 పాఠశాలలపై వైమానిక దాడులు

దీనిని యుద్ధ నేరంగా పేర్కొన్న ఇరాన్ ప్రభుత్వం

దాడులను తీవ్రంగా ఖండించిన ఐక్యరాజ్యసమితి

ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిక



మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఇరాన్‌లోని పలు పాఠశాలలే లక్ష్యంగా జరిగిన మిగతా 2లో

## భారత్‌కు రష్యా భరోసా: గల్ఫ్ సంక్షోభం వేళ ఇంధన సాయానికి సిద్ధం

గల్ఫ్ సంక్షోభం వేళ భారత్‌కు ఇంధన సాయం చేస్తామన్న రష్యా

యుద్ధం ముదిరితే అదనపు చమురు సరఫరాకు మాస్కో హామీ

దేశంలో 50 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయన్న కేంద్రం

అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడిచమురు ధరలతో ఆందోళన

పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపిన పెట్రోలియం శాఖ



పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ, భారత్‌కు దాని మిత్రదేశం రష్యా అండగా నిలిచింది. యుద్ధ పరిస్థితుల కారణంగా గల్ఫ్ దేశాల నుంచి ముడిచమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడితే, భారత్‌కు అవసరమైన మిగతా 2లో

## మెడికల్ కాలేజీల్లో అదనంగా 11 సీట్లు

అవయవదానంలో దేశంలో ఏపీ ఆరో స్థానంలో నిలిచిందన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

గత రెండు నెలల్లో 64 మందికి అవయవ మార్పిడి జరిగినట్లు వెల్లడి

రాష్ట్రవ్యాప్తంగా 5,000 మంది అవయవాల కోసం నిరీక్షిస్తున్నారన్న మంత్రి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మార్పిడి శస్త్రచికిత్సలు పెంచాలని ఆదేశాలు



గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు తేడా లేకుండా పోయిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల్లో గత ప్రభుత్వం పెట్టిన విధానాలపై విమర్శలు చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో కూడా సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల విధానాలను తీసుకొచ్చారని ఆరోపించారు. 50 శాతం కన్వీనర్, 30 శాతం మేనేజ్మెంట్, మిగతా 2లో

## ఏపీపీఎస్సీ నియామకాల చట్టసవరణ బిల్లు

ఫ్యాక్షన్ రాజకీయాలపై యుద్ధం

చంద్రయ్య త్యాగానికి గుర్తింపు

వర్సిటీల్లో 3,371 పోస్టుల భర్తీ.. 3 నెలల్లో పూర్తి చేస్తాం

వైఎస్ హయాంలో రాష్ట్రంలో మారణహోమం జరిగింది

త్వరలో కొత్త నోటిఫికేషన్ జారీ చేయనున్న కూటమి ప్రభుత్వం

విశ్వవిద్యాలయాల్లో 3,371 అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం

వచ్చే మూడు నెలల్లో యుద్ధప్రాతిపదికన నియామకాలు పూర్తి చేస్తామన్న మంత్రి లోకేశ్

గత నోటిఫికేషన్లలోని న్యాయపరమైన చిక్కుల కారణంగా ప్రక్రియ ఆలస్యం

కాంట్రాక్ట్ ఉద్యోగుల వెయిటేజ్‌పై న్యాయసలహా తీసుకుంటున్నామని వెల్లడి

ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్. బాధితుల కుటుంబాలకు ఉద్యోగ భరోసా: మంత్రి లోకేశ్

ఫ్యాక్షన్ బాధితుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన లోకేశ్

జీసీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగంతో ఈ చట్టం అమలుకు శ్రీకారం

ఫ్యాక్షన్ రాజకీయాలకు శాశ్వతంగా ముగింపు పలకడమే ని తమ లక్ష్యమన్న మంత్రి

గత ప్రభుత్వం ఈ బిల్లును కౌన్సిల్‌లో ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందని విమర్శ

రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాల చరిత్రను ప్రస్తావిస్తూ.. 1996లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచే ఫ్యాక్షన్‌పై యుద్ధం ప్రకటించారని లోకేష్ గుర్తుచేశారు.



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 'ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు' సవరణపై మంత్రి నారా లోకేష్ కీలక ప్రసంగం చేశారు. రాజకీయ హత్యలకు గురైన కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ బిల్లు, గతంలో ఎదురైన అడ్డంకులను అధిగమించి మళ్లీ సభ ముందుకు వచ్చింది.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. "2025 సెప్టెంబర్ 27న ఈ బిల్లును అసెంబ్లీ ఆమోదించి మండలికి పంపించాం. మిగతా 2లో

## టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేయాలి



- ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలని వైసీపీ మాజీ మంత్రి ఆర్కె రోజాడిమాండ్ చేశారు
- టీటీడీ పదవికి నాయుడు అనర్హుడని ఆరోపించారు.
- ఆయన హయాంలో ఆవుల మరణాలు, తొక్కిసలాట ఘటనలు జరిగాయని అన్నారు
- దేశంలో ఏ ఆలయ చైర్మన్‌కు సంబంధించిన వీడియోలు ఇలా బయపటడిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. మిగతా 2లో

## కాంగ్రెస్ హయాంలో ఉపాధి అంటే ఒక హామీ

అంగన్‌వాడీలపై కూటమి ప్రభుత్వానిది దౌర్జన్యకాండ.

అర్ధరాత్రి అరెస్టులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.

డిమాండ్ల సాధనపై శాంతియుత నిరసన చేయడం తప్పేనా ?

హక్కులు అడిగితే సంకెళ్లు వేస్తారా ?

మహిళలని చూడకుండా ఇదెక్కడి అమానుషం ?

అర్ధరాత్రి అరెస్టులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.





డిమాండ్ల సాధనపై శాంతియుత నిరసన చేయడం తప్పేనా ? హక్కులు అడిగితే సంకెళ్లు వేస్తారా ? మిగతా 2లో

## బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

పడవలు మరమ్మతులకు రూ.30 కోట్లు వెచ్చిస్తున్నాం

2014-19లో వడ్డెర్లకు, రజకులకు, మత్స్యకారులతో ఇతక బీసీ కులాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం

గతంలో ఆదరణ, ఆదరణ 2.0 పథకాలను ప్రారంభించిన ఘనత సీఎం చంద్రబాబుదే

త్వరలో ప్రారంభించబోయే ఆదరణ 3.0లో వడ్డెర్లకు ప్రాధాన్యమిస్తున్నాం



2014-19లో వడ్డెర్లకు, రజకులకు, మత్స్యకారులతో ఇతక బీసీ కులాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం గతంలో ఆదరణ, ఆదరణ 2.0 పథకాలను ప్రారంభించిన ఘనత మిగతా 2లో

## గల్ఫ్ దేశాల్లో యుద్ధ పరిస్థితులు.. ఎవరూ ఆందోళన చెందవద్దు



- ఇరాన్.. గల్ఫ్ దేశాలపై చేస్తున్న దాడులతో యుద్ధ పరిస్థితులు నెలకొనగా.. ఆయాదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.
- అసెంబ్లీ సమావేశాల్లో పశ్చిమాసియా పరిస్థితులు, గల్ఫ్ దేశాల్లో ఉన్న ఆంధ్రుల రక్షణపై ఆయన మాట్లాడారు. మిగతా 2లో

## 30 రోజుల్లో భవన నిర్మాణ అనుమతులు.. నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్



- ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు.
- అగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించిన చట్టంలో మార్పులు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు. మిగతా 2లో

## ఇలా చేయడానికి మీకు సిగ్గనిపించడం లేదా?

లడ్డూలో వాడే నెయ్యి విషయంలోనూ...

తప్పు చేసి, దాన్ని వేరొకరిమీదకు నెట్టి

భక్తి, నిబద్ధత, నిష్ఠ కలిగిన వారే ఉండాలి

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు కలియుగ ప్రత్యక్ష దైవం. వేంకటేశ్వరస్వామి కొలువై ఉన్న తిరుమల, తిరుపతి ఆలయాల నిర్వహణ, పరిపాలన అత్యంత పవిత్రతోపాటు నిష్ఠగా చేయాల్సిన బాధ్యత అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

శాసనమండలిలో తిరుమల లడ్డూ అంశంపై చర్చ నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేవారు.

టీటీడీ ఛైర్మన్ పదవిలో నిష్కలంక వ్యక్తిత్వం, అచంచల భక్తి, నిబద్ధత, నిష్ఠ కలిగిన వారే ఉండాలని, కానీఈ పవిత్రమైన స్థానాన్ని సీఎం చంద్రబాబు నాయుడు స్వార్థ రాజకీయాలకు వేదికగా మార్చారని ఆయన విమర్శించారు.

ఆలయ ప్రతిష్ఠను మంటగలిపేలా వ్యవహరించారని, ఒక బాధిత మహిళ ఎన్నికలకు ముందే చంద్రబాబుకి లేఖ రాస్తూ ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ తనను మోసం చేశారని, తన జీవితంతో ఆడుకున్నాడని, ఏ చిన్న పనితో ఆడవారు వచ్చినా వారిని ఇబ్బంది పెడతారంటూ ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.

ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు గట్టిగా అడగడం తప్పేలా అవుతుందని నిలదీశారు. రెండేళ్లు అవుతున్నా.. ఆ హామీలకు దిక్కూ మొక్కూ లేదని నిలదీయడం నేరం అవుతుందా? అని ప్రశ్నించారు.



ఒక బాధ్యత ఉన్న వ్యక్తిగా చంద్రబాబు ఈ ఫిర్యాదుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సింది పోయి, ఇన్నిరకాల ఆరోపణలు ఉన్నాయని తెలిసి కూడా, విచారణ, చర్యలన్నవి పూర్తిగా పక్కనపెట్టి, మిగతా 2లో

## సత్తెనపల్లిలో నాకున్న 22 ఎకరాల పొలాన్ని సర్వే చేయాలని నోటీసులు ఇచ్చారు



- తన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారన్న అంబటి
- చంద్రబాబు, లోకేశ్ కు వేరే పనేం లేదా అని ప్రశ్న
- గుంటూరులోని తన నివాసానికి కూడా నోటీసులు ఇచ్చినా ఆశ్చర్యపోనని వ్యాఖ్య
- నా ఆస్తులపై దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు: అంబటి రాంబాబు

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్ష సాధింపు చర్యలు మితిమీరిపోయాయని, కూటమి ప్రభుత్వం తన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తోందని మాజీ మంత్రి, మిగతా 2లో

# యథేచ్ఛగా అక్రమ కలప రవాణా

**- కుక్కునూరు,అమరవరం అటవీ రేంజ్ లలో కనుమరుగవుతున్న ప్లాంటేషన్ లు**
**- గొడ్డలి వేటుకు అంతరించిపోతున్న అడవులు**
**- అటవీ భూములను ఆక్రమిస్తున్న ఛాంబర్ల నిర్వాహకులు**
**- మామూళ్ల మత్తులో జోగుతున్న కొంతమంది అటవీ అధికారులు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్






ఇంతకుముందు అధికారుల కళ్ళు కప్పి కలపను అక్రమంగా తరలించడానికి స్మగ్లర్లు నానాతంటాలు పడేవారు.ఇంటిఅవసరాలకు అడవినుంచి ఎండుకట్టెలను తీసుకువచ్చేవాళ్లను అధికారులు పట్టుకునేవారు.కనీసం పొగాకు బ్యారన్ లకు కూడా కలప కావాలన్నా రైతులు కష్ట పడేవారు.కానీ గత పదేళ్లుగా అలాంటి ఇబ్బందులు ఏమిలేవు...ఎందుకంటే కాసులకు కక్కుర్తిపడే కొంతమంది అటవీ అధికారులు వచ్చారు కాబట్టి. కుక్కునూరు,అమరవరం అటవీ కార్యాలయాల్లో కొన్నేళ్లుగా మామూళ్లకు అలవాటుపడిన కొంతమంది అధికారులు చూస్తుండగానే అటవీ కార్యాలయాల ముందునుంచే ట్రాక్టర్లు,లారీల్లో అక్రమంగా కలపను తరలించుకుపోతున్నా పట్టించుకోవడంలేదు.తాటి,మామిడి,వేప ,నారవేప,జామాయిల్ (యూకలిప్టస్) వంటి మారుజాతి కలపమాటున విలువైన కలపను తరలిపోతున్నారు.కాగా ప్రస్తుతం కలపను నిత్యం అక్రమంగా తరలించే స్మగ్లర్లతోటే కొంతమంది అటవీ అధికారులు చెట్టపట్టాలేసుకుని తిరుగుతుండటం గమనార్హం.

**కనుమరుగైన నారవేప వృక్షాలు :**

విలువైన టేకు,జిట్రేగు,ఏగిస,గంధం,పాల వంటి నాణ్యమైన వృక్షాలు మచ్చుకైనా కనిపించడంలేదు.ధ్వజస్థంబాల పేరుతో నారవేప చెట్లను ఎండోమెంట్ కు వుంది నుంచి రెండు వందలకు రశీదు ఇచ్చి,వెనుక వైపున రూ.40వేలనుంచి 50వేలను అధికారులు వసూలు చేస్తున్నారనే విమర్శలు అటవీశాఖ సిబ్బంది నుంచే వస్తున్నాయి.అందువల్ల టేకు,జిట్రేగు మాదిరిగా నారవేపచెట్లు కూడా కనుమరుగవుతున్నాయి.గత 30ఏళ్ల నుంచి అటవీసంరక్షణ,మొక్కల పెంపకం(కంపా),వన్యసంరక్షణ సమితి ద్వారా పెంచిన టేకు,జామాయిల్ ప్లాంటేషన్ లోని భారీ వృక్షాలు సైతం కొంతమంది అటవీ అధికారుల ధనదాహానికి కనుమరుగుకాగా,మరికొంత మంది అధికారులు స్మగ్లర్లకు సహకరిస్తున్నారు.అధికారుల నిఘా లేకపోవడంతో అక్రమ కలప రవాణాకు అలవాటుపడిన కొంతమంది స్మగ్లర్లు రాత్రి,పగలు తేడా లేకుండా యథేచ్ఛగా కలపను తరలించుకుపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా అటవీ అధికారులు దృష్టి సారించాలని పర్యావరణ ప్రియులు కోరుతున్నారు.

# హోలీ సంబరాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన, సిద్దన రమేష్

గాయత్రి వార్తలు



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో చెన్నారావుపేట మండలం నుండి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్ల ట్రాక్టర్ వాహనాలను గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి వారి జాతర సందర్భంగా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామ యువ సర్పంచ్ మైదం రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభు బండిని మండల నాయకులు టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఖాదర్ పేట శివారు గొల్లపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో హోలీ పండుగను పురస్కరించుకొని మనలో ఐక్యత, స్నేహభావం, సహకారం, పెంపొందించే హోలీ పండుగ అని అందరి కుటుంబాల్లో ఇంద్రధనస్సులోని ఏడు రంగుల్లాగా మన జీవితాల్లో శాంతి సమృద్ధి సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,సర్పంచులు మోహన్ నాయక్, మహబ్ సింగ్, ధార రంజిత్, గూగులోత్ నీలా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, ఆవుల రాములు స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్,మెండే విజేందర్,వల్లాజి మహేందర్, రాధారాపు కృష్ణ,నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-పంట రికార్డులపై క్షేత్రస్థాయి పరిశీలన

**- పారదర్శకత,ఖచ్చితత్వం పై దృష్టి పెట్టాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఈ -పంట సూపర్ వైజర్ చెక్ రికార్డులు పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ఈ-పంటకు సంబంధించి సూపర్ వైజర్ చెక్ రికార్డులను క్షేత్రస్థాయిలో ఆమె తనిఖీలు చేశారు. పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామం వరిపంట పొలాల్లో బుధవారం ఈ- పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ-పంట సూపర్ వైజర్ చెక్ రికార్డులు పారదర్శకంగా ఉంటే ప్రభుత్వ పరంగా రావలసిన రాయితీలు, పకృతి వైపరీత్యాలు సమయంలో వివిధ రకాలు ఇన్సూరెన్స్ పథకాలు ద్వారా ఆయా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతు సంబంధించిన ప్రతి ఎకరాను పంట వివరాలు నమోదు ప్రక్రియలో పారదర్శకత మరియు ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయాను కూలంగా డేటాను నమోదు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని, ఏలాంటి లోపాలు ఉన్నా వెంటనే రైతులు సమక్షంలో సరిదిద్దాలని ఆదేశించారు. రైతులు సాగు చేసిన పంట రకం, విస్తీర్ణం, సాగు నీటి వనరులు, ఆయా పొలం కు సంబంధించిన రైతా ? కాదా, తదితర వివరాలను యాప్‌లో నమోదు చేసిన డేటాతో సరిపోల్చాలని ఆదేశించారు. ?రైతులకు ప్రయోజనాలకు ఈ-పంట నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ, పంట భీమా, వివిధ రకాలు రుణాలు, మరియు పంట నష్టపరిహారం వంటి ప్రభుత్వ ఫలాలను పొందాలంటే ఈ నమోదు తప్పనిసరి అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన వివరాలను ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నమోదు ప్రక్రియలో జాప్యం వహించకూడదని అధికారులకు ఆదేశించారు. బోర్‌వెల్ ఆధారిత సాగు ప్రాంతాల్లో నీటి వనరులను సంరక్షించడానికి ఆరుతడి పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక లాభదాయకత కలిగిన పంటలుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాక మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం, ఉత్పత్తి అంచనాలు మరియు ఎకరాకు దిగుబడి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో ఉత్పత్తి స్థితిగతులుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి షేక్ హబీబ్ భాషా, సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, తహశీల్దారు యస్.డి భ్రమరాంబ, మండల వ్యవసాయ శాఖ అధికారి సి.హెచ్.శ్రీనివాస రావు, గ్రామ సర్పంచి గుంజ క్రీస్తుమణి, ఉప సర్పంచి చింతమనేని శివగోపాల్, నీటి సంఘం సభ్యులు గుండుబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.?

# కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రభ బండ్ల ప్రదర్శనలో మాజీ ఎమ్మెల్యే పెద్ది

**- పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...,**

గాయత్రి వార్తలు



చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో కట్టిన ప్రభ బండిని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు తక్కలపల్లి రవీందర్ రావు, చెన్నారావుపేట మండలం అధ్యక్షులు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ: కోనాపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పార్టీ కుటుంబ సభ్యుల కోరికలన్నీ నెరవేర్చి, ప్రతి ఒక్కరు సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు.యూత్ కమిటీ సభ్యులు కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాతో సత్కరించి, పూల బొకేతో స్వాగతం పలికారు.హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ ప్రభ బండ్ల ప్రదర్శనలో గ్రామ మహిళలు కోలాటం ఆడారు.యువకులు హోలీ సంబరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోనాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు,యూత్ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే రక్షణ కవచం

**- ఏఎస్పీ సుస్మితా రంగనాథన్ వెల్లడి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

మారుతున్న సాంకేతిక కాలంలో విద్యార్థులు,ముఖ్యంగా మహిళలు సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జంగా రెడ్డిగూడెం ఏఎస్పీ శ్రీమతి సుస్మితా రంగనాథన్ పిలుపునిచ్చారు. చత్రపతి శివాజీ త్రిశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో మహిళా సాధికారిక విభాగం,శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

**డిజిటల్ జాగ్రత్తలు:**

మన మొబైల్‌కు వచ్చే ఓటీపీ లను ఎవరికీ షేర్ చేయకూడదని, అపరి చిత వ్యక్తుల నుండి వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయ వద్దని హెచ్చరించారు.నోటిఫికేషన్లు లేకుండా ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి నగదు వసూలు చేసే మోసగాళ్ల పట్ల విద్యా ర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.సైబర్ నేరగాళ్లు పోలీస్ లేదా సీబీఐ అధికారులమని చెప్పుకుంటూ వీడియో కాల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడ తారని, ఫోటోల మార్ఫింగ్ వంటి చర్యలకు భయ పడకుండా పోలీసు లను సంప్రదించాలని వివరించారు.నకిలీ లోన్ యాప్‌లు, పెట్టుబడి మోసాల గురించి విద్యార్థు లకు అవ గాహన కల్పించారు.డా. ఎన్.




ప్రసాద్ బాబు (ప్రిన్సిపల్) ట్యాక్స్ రిఫండ్ పేరుతో వచ్చే బ్యాంకు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనధికారిక యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వి. సుభాష్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. వీరప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఎం. మధు, సీనియర్ అధ్యాపకులు డా. సిహెచ్. బదరీ నారాయణ, టి.వి. రాంబాబు, మహిళా సాధికారిక విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మధువర్సు వారి బ్రాహ్మణ అన్నసత్ర ఉభయం.



కళ్యాణోత్సవం రోజు వస్త్రాలు, పూలు, పండ్లు సత్రం తరుపున స్వామి వారికి సమర్పించు కార్యక్రమం

గాయత్రి వార్తలు

మండలం వెలుగొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం గురువారం తెల్లవారుజామున నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్కకళ్యాణం లో భాగంగా కీర్తి శేషులు మధువర్సు సత్యనారాయణ సతీమణి కుసుమంబా వారి కుమారుడు మాధవరావు మనవళ్లు చౌడ వెంకట జయంత్ కుమార్ గోపాలకృష్ణ వారలు స్వామి వారికీ నూతన వస్త్రాలు సమర్పించారు. బజాభజన్త్రీలు పూర్ణకుంభం మధ్య మధువర్సు వారి కుటుంబం వారు స్వామి వారి కళ్యాణమును దిగ్విజయం చేయడం జరిగింది. కళ్యానానికి వచ్చిన బ్రాహ్మణ భక్తులకు మధువర్సు మాధవరావు ఉభయం ద్వారా ఫలహారం తో పాటుగా అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చివరి రోజైన రథం వూరేగింపు అయిన తదుపరి అన్నసత్ర కమిటీ నిర్ణయం మేరకు జమా ఖర్చులు తెలియ జేయడంతో పాటుగా నూతన ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియ జేయుచున్నారు.

# పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన..!

గాయత్రి వార్తలు



రాష్ట్రంలో వచ్చే నెల 2వ తేదీ తరవాత గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించనున్నారు. ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక పాలన కొనసాగనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. సర్పంచుల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అంతకంటే ముందు, ఆ వెంటనే ఎన్నికలు నిర్వహించే అవకాశం లేనందున.. కొన్ని నెలలపాటు ప్రత్యేక అధికారులతో పంచాయతీ పాలన కొనసాగించనున్నారు. ఈలోగా కొత్త ఎన్నికల కమిషనర్ నియామకం, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుండటంతో ఎన్నికల ఆలస్యానికి ఇది ఒక కారణం కానుంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే సీపిఐ ఆజెండా

**- కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు విరాళాలు ఇచ్చి సహకరించండి.**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్, సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మి ఇందిర.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



గడప గడపకు సిపిఐ కార్యక్రమంలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి 16 వ డివిజన్ నందు నిధి వసూలు కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశం లోని విడుద తాడిత ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అనేక పోరాటాలను నిర్వహిస్తుందని తెలిపారు. దేశంలో పేద ప్రజలకు తినడానికి తిండి,కట్టుకోవడానికి దుస్తులు,ఉండడానికి ఇల్లు కావాలని వేలాది మందికి ఇళ్ల స్థలాలను, వేలాది ఎకరాల భూములను పంపిణీ చేసిన గొప్ప పార్టీ సిపిఐ అని కొనియాడారు.భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ వందల పోరాటాలను ఉద్యమాలను ప్రజలందరికీ తెలియజేస్తూ ఉద్యమాలకు అవసరమైన నిధులను ప్రజల నుండి సమీకరించాలని రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గడప గడపకు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు వెళ్లి పార్టీ ఉద్యమ నిధిని సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి 16వ డివిజన్ పార్టీ సభ్యులు ఉప్పులూరి లక్ష్మి, భవాని ,కొండేటి మేరి, జ్యోతి, జోజి మేరీ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక పాఠశాలకు ఉత్తమ రక్తదాన శిబిర మోటివేటర్ పురస్కారం అందజేత్..

**- తలసేమియా వ్యాధి చిన్నారుల రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్నందుకు గాను**
**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

గాయత్రి వార్తలు




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్లోక పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ కు ఉత్తమ రక్తదాన శిబిర మోటివేటర్ పురస్కారం -2026 ను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు శ్లోక పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ సహకరించడం జరుగుతుందని,పాఠశాల అంటే కేవలం విద్య మాత్రమే కాదని విద్యతో పాటుగా సామాజిక సేవలో విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ఎంతగానో అభినందనీయమని అన్నారు. రక్తదాన శిబిరం నిర్వహించాలంటే చాలామంది సహయ, సహకారాలు అవసరం అవుతాయని, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారందరికీ అవార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు.తల సేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉందని అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.ఈ శిబిరాలను విజయవంతం చేయడానికి సామాజిక సేవకులు,రక్తదాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# అక్షర ఆంధ్రను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**
**- అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో నిర్దేశించిన నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు నగరంలో మూడో డివిజన్ నవాబుపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు జరుగుతున్న అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 97 వేల 200 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా 9,270 సెంటర్లలో అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలకు హాజరైన అభ్యాసకులు ఈనెల 15వ తేదీన నిర్వహించే ఫైనల్ పరీక్షలకు అర్హత సాధించాలన్నారు. ఫైనల్ పరీక్షలలో కూడా ఉతీర్ణులు అయ్యేలా ఉత్తమ విద్యా బోధనా చేయాలని, అక్షర ఆంధ్ర కార్యక్రమం ఏలూరు జిల్లాలో పూర్తిస్థాయిలో విజయవంతమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, మెప్మా పీడీ రాజబాబు, వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు ప్రభాకరరావు, సిఎంఎం ఝాన్సీ రాణి, ప్రభృతులు పాల్గొన్నారు.

# అనాధశ్రమ చిన్నారులకు బుక్స్ పండ్లు పంపిణీ కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్...

గాయత్రి వార్తలు



కామారెడ్డి మండలంలోని భవానిపేట్ శివారు చిల్డ్రన్ హోమ్ లోని చిన్నారులకు బుక్స్,పెన్స్ డిక్షనరీ లు మరియు పండ్లు పంపిణీ చేసిన చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శుభాకాంక్షలు చెపుతూ కలవడానికి వచ్చే వాళ్లకి షాలువాలు,పూల బొకేలకి బదులుగా నోట్ బుక్స్,పెన్స్ ఇతర అవసరమైనా వస్తువలని ఇవ్వాలని చెప్పడం జరిగింది. దీనికి సహృదయంతో స్పందించిన వారు నోట్ బుక్స్,డిక్షనరీ లు ఇవ్వడం ఇవ్వడం జరిగింది.వాటిని వెంటనే మనకు దగ్గరలో ఉన్న ఆశ్రమం చిన్నారులకు నోట్ బుక్స్,పెన్స్,డిక్షనరీ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.
ఎవరైనా దాతలు ఉంటే కూడా సమాజ సేవలో ముందుండాలని, మానవ సేవే మాధవ సేవ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ హోమ్ నిర్వాహకులు శోభన్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,బంగారు దేవదాసు,ఇటుకల శ్రీనివాస్, అక్షయ్,ప్రేమ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్




జిల్లాలోని ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం సాయంత్రం పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పునరావాస కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణానికి, సెల్ ఫోన్ నెట్వర్క్ టవర్ల ఏర్పాటు, ఎంఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు నిమిత్తం భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, కాలనీల నిర్మాణం, జాతీయ రహదారులు, ఎంఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు, బిఎస్ఎంఎల్ టవర్ల ఏర్పాట్లకు సంబంధించి భూసేకరణ ను సంబంధిత గ్రామాలలో పీసా కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించి ఆమోదం తీసుకోవాలని, ఆమోదం అనంతరం భూసేకరణ ప్రకటనలను విడుదల చేయాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబందించి కోర్ట్ లలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోని ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి.విశ్వేశ్వర రావు, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో లు యం.అచ్యుత అంబరీష్, రమణ, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారి పోతురాజు పాల్గొన్నారు.

# కొబ్బరి చెట్టు పైనుంచి పడి చెంచు యువకుడు మృతి

**- బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటూ కుటుంబ సభ్యుల డిమాండ్**

గాయత్రి వార్తలు



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో పండుగ వేళ విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం కొబ్బరి చెట్టు పైనుంచి పడి చెంచు యువకుడు కాళిదాసు (32) మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కొబ్బరికాయల నిమిత్తమై చెట్టుపైకి ఎక్కి కొబ్బరికాయలు కోస్తుండగా కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చెట్టు పైకి ఎక్కించిన యజమానిపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు మరియు చెంచు జాతి యువకులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న అమ్రాబాద్ ఎస్సై హన్మంత్ రెడ్డి సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించి చుట్టుపక్కల వాళ్ళని విచారించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశామని అన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన సింగూరు డ్యామ్ సేఫ్టీ పనులను పూర్తి చేయాలి .
# జులై నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందించాలి .

గాయత్రి వార్తలు



పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనుల లను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక ను సమర్పించాలి . ఉగాది లోగా పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులకు శంకుస్థాపన చేయాలి . సింగూరు ప్రాజెక్టు సుందరీకరణ, ప్రాజెక్టు పరిరక్షణ పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలి . సింగూర్ ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తిచేయాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆదేశం. రాష్ట్ర సచివాలయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, జుచీజ లు , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఞూ= లను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పనులకు ఉగాదిలోగా శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.